సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

శనివారం 22 మార్చి
2025 , పేజీలు 06

అదిలాబాద్ - మంచిర్యాల



సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

# తొలిరోజే అవాంతరం..

- జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పరీక్ష కేంద్రంలో అవాంతరం - 2 గంటలు ఆలస్యంగా మొదలైన మొదటి పరీక్ష. - విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు - జిల్లా వ్యాప్తంగా 49 పరీక్ష కేంద్రాల్లో - 9189 మంది విద్యార్థులు హాజరయ్యారు



**మంచిర్యాల మార్చ్ 21 ,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల తొలిరోజు అవాంతరం చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 49 పరీక్ష కేంద్రాల్లో శుక్రవారం మొత్తం 9189 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు బాలురు 4725, బాలికలు 4464 మంది ఉన్నారు.అంతెలుగు పేపర్ కు బదులుగా హిందీ పేపర్ కేంద్రానికి చేరుకుంది. ఈ విషయం గుర్తించి అప్రమత్తమైన సీఎస్ జిల్లా విద్యాశాఖాధికారికి తెలియజేశారు. ఈ ఘటన పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న సెంటర్‌లో జరగడంతో గందరగోళం నెలకొంది.వెంటనే అప్రమత్తమైన డీఈవో.. జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అధికారులు అక్కడికి చేరుకొని సరిచేసిన పరీక్ష పేపర్‌ను విద్యార్థులకు ఇచ్చారు. ఉదయం 9.30గంటలకు ప్రారంభం కావాల్సిన పరీక్ష 11:30 గంటలకు మొదలైంది. దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వచ్చింది.( మిగితా..2లో )

పకడ్బందీగా 10వ తరగతి

# వార్షిక పరీక్షలను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

2 లో



బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను

# సందర్శించిన సైంటిఫిక్ అధికారి రామకృష్ణ



2లో

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్, సోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలోని పదవ తరగది పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు.సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావ్,అధికారులు పరమేశ్వర్,తహసీల్దార్‌లు మల్లేష్,రాజు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాదు (జైనూర్ )**
**మార్చి 21 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత సమయంలోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును పరిశీలించి, విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. మార్కెట్ యార్డ్ కు వచ్చే రైతులు, ప్రజల సౌకర్యార్థం నిర్మించడం జరుగుతుందని, పనులను త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని తెలిపారు. మండలంలోని మార్లవాయి గ్రామపంచాయతీ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా నీటిని అందించేందుకు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నీటిని అందించలేని ప్రాంతాలలో వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని

# పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్ మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో గల జిల్లా పరిషత్ ప్రాధమిక ఉన్నత పాఠశాల,ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల ను సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని డీఈఓ ప్రణితను అడిగి తెలుసుకున్నారు పరీక్షా కేంద్రాలలో అన్ని మౌళిక వసతుల ను పరిశీలించి, పరీక్షలు అయ్యేంతవరకు పకడ్బందీగా వ్యవహరించాలని, విద్యార్థులు సెల్ ఫోన్లు,ఎలాక్ట్రానిక్ పరికరాలు, తదితర పరీక్షా కేంద్రాల కు తీసుకురాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



# తొలిరోజే అవాంతరం....

## విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు



మొదటి రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష 2 గంటల ఆలస్యంగా ప్రారంభమైందని తెలిపారు. రోజు వారిగా, ప్రశ్నాపత్రాల సెట్ల వారిగా పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలను బందోబస్తు మధ్య ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, ఆఖరి నిమిషం వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునే ప్రశ్నాపత్రాల వివరాలు ఎవరికి తెలియదని తెలిపారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్ నుండి స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించవలసి ఉంటుందని, ఈ క్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం-03015 కు తరలించే ట్రంక్ బాక్సులో రెండవ రోజు పరీక్ష సంబంధించిన ప్రశ్నాపత్రాలు ఉన్నాయని గమనించి, పరీక్షా కేంద్రానికి రావలసిన ప్రశ్నాపత్రాల బాక్సును వెతకడంలో 1.30 గం సమయం పట్టిందని, ఉన్నతాధికారుల అనుమతి పొంది, పరీక్షా కేంద్రానికి తరలించి, విద్యార్థులకు ప్రశ్నాపత్రాలను అందించడంలో మొత్తం 2 గంటల ఆలస్యం జరిగిందని, విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు ఉదయం 11.30 గం నుండి మధ్యాహ్నం 2.30 గం వరకు నిబంధనల ప్రకారం 3 గంటల సమయం ఇవ్వడం జరిగిందని, 2 గంటల ఆలస్యంగా పరీక్ష ప్రారంభమైనందున విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ట్రంక్ బాక్సో గుర్తించి రెండవ రోజు పరీక్ష ప్రశ్నాపత్రాలను తెరువలేదని, రాష్ట్ర ప్రభుత్వ సీల్తో పోలీస్ స్టేషన్లో అలాగే భద్రపర్చబడి ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని, ఒక ప్రశ్నాపత్రానికి బదులు మరొక ప్రశ్నాపత్రం ఇచ్చారని, పేపర్ లీక్ అయింది అంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహించిన పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు మీర్ సర్దార్ అలీఖాన్, శాఖ అధికారి ఎన్.ఆర్. పద్మజ లను సస్పెండ్ చేయడం జరిగిందని, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# పకడ్బందీగా 10వ తరగతి వార్షిక పరీక్షలననిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల కొరకు 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 6 వేల 779 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల కొరకు ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు, త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య-ఆరోగ్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆర్.టి.సి. ద్వారా పరీక్షా సమయం సమయానికి అనుగుణంగా బస్సులు నడిపిస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయం ప్రారంభానికి గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని, పరీక్షా కేంద్రంలోనికి చరవాణిలకు అనుమతి లేదని తెలిపారు. ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక పరీక్షలు జరగనున్నాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా జాగ్రత్త చర్యలు పాటించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన సైంటిఫిక్ అధికారి రామకృష్ణ

**బెల్లంపల్లి, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**

భారత ప్రభుత్వానికి సంబంధించి దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్, కల్పక్కం, తమిళనాడు రాష్ట్రంలోని అటామిక్ ఎనర్జీ విభాగం, సైంటిఫిక్ ఆఫీసర్-ఎఫ్ గా విధులు నిర్వహిస్తున్న బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థి రంగ రామకృష్ణ ఈరోజు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించడం జరిగింది. ఆయనను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్, ఏఇఇ హెచ్ ఓ డి వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు ఘనంగా స్వాగతం తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది. ఈ సందర్భంగా సైంటిఫిక్ అధికారి (ఎఫ్) రంగ రామకృష్ణ మాట్లాడుతూ బెల్లంపల్లిలోని సీఎస్ఐ హైస్కూల్లో చదివిన అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరడం జరిగిందని, ఆరోజు కనీస సౌకర్యాలు లేకున్నా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 90 శాతం ఉత్తీర్ణత సాధించానని, ఆ తరువాత ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగడానికి పునాది ఈ కళాశాల అని కళాశాలలోని అప్పటి జ్ఞాపకాలని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. ప్రస్తుతానికి వారు చేస్తున్న పని గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. మూడు సంవత్సరాలు కష్టపడి కోర్సులు పూర్తిచేస్తే, 30 సంవత్సరాలు జీవితంలో వెనుకకు చూడకుండానే జీవితం కొనసాగించవచ్చని అన్నారు. కళాశాల విద్యార్థులకు అవసరమైనప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ ఇక్కడ చదివిన విద్యార్థి దేశానికి సేవ చేసే సైంటిఫిక్ అధికారిగా బాధ్యతలు చేపట్టడం చాలా గర్వకారణంగా ఉందని వారిని కొనియారారు. ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకున్నా ఈ స్థాయికి ఎదగడం సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థులకు ఒక మోటివేటర్గా వీరి జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సురేష్, పూర్వ విద్యార్థి సామాజిక కార్యకర్త రంగా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని లిటిల్ స్టార్ హై స్కూల్,గవర్నమెంట్ గెజిటెడ్ నెంబర్ వన్ హై స్కూల్లలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్పరిశీలించి,సిబ్బందికిసూచనలు చేశారు.పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని,దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని తెలిపారు.



### నీటి సమస్య రాకుండ

# ప్రత్యాన్మాయ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

ఖండాల గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఖండాల గ్రామంలో 68 కుటుంభాలు, 342 జనాభా ఉందని, ఖండాల గ్రామము నుండి 4 కి.మీ దూరంలో వాగు వద్ద బోరెవెల్ వేసి అక్కడి నుండి పైపు లైను ద్వార ఖండాల గ్రామము లోని ట్యాంకు ద్వారా ఉదయం 7:00 గం.లకు, సాయంత్రం 6:00 గం.లకు రోజుకు 10,000 లీటర్ల నీటిని సరఫరా చేయడము జరుగుతుందన్నారు. ఉదయము ఒక గంట పాటు, సాయంత్రము ఒక గంట నీటిని సరఫరా చేయడం జరుగుతుందనీ అన్నారు.ముఖ్యంగా ఖండాల గ్రామములో బూగర్భ జలాలు అడుగంటి పోవడముతో నీటి సరఫరా నిర్ణీత సమయంలో చేయడము జరుగుతుందని, ప్రత్యామ్నాయ దిశగా ట్యాంకర్ల ద్వారా నీటిని అవసరమైన సందర్భంలో గ్రామ పంచాయితి ట్యాంకరు ద్వార సరాఫరా చేయడము జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజులకోసారి



వస్తున్న సందర్భంలో తీవ్ర సమస్య ఏర్పడుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారని, అయితే గ్రామస్థులకు తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా గ్రామంలో నిర్మించిన చిన్నపాటి ట్యాంకుకు సమీపంలోని బోరుబావి నుంచి పైపులైన్ కనెక్షన్ యిచ్చి దీని ద్వారా ప్రతి రోజు ఉదయం ,సాయంత్రం రెండు సార్లు ఆ ట్యాంకును నింపడం జరుగుతుందని,దీంతో ఉదయం 5 వేల లీటర్లు, సాయంత్రం ఐదు వేల లీటర్లను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. భూగర్భజలాలు అడుగంటి పోవడం ద్వారా నీటి సమస్య తలెత్తుతుందని అందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.బావుల్లో నీరు అడుగంటిపోతున్న సందర్భంలో నీరు బురదగా వస్తున్నాయని,గ్రామస్తులు అవే నీరు త్రాగటం వల్ల అనారోగ్యానికి గురవుతారని,ఇంటింటికీ మిషన్ భగీరథ నల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడో దూరంలో ఉన్న బావి దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకోవడం కన్నా ఇంట్లోనే భగీరథ నల్లాల ద్వారా నీటిని వినియోగించుకోవాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు

## -ఆదర్శ రైతులకు సన్మానం

**పెంబి, మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్:**

అడవులు పచ్చగా ఉంటేనే మన అందరి జీవితాలు ఆనందమయంగా ఉంటాయని, ప్రతీ వ్యక్తి అడవుల సంరక్షణను తమ బాధ్యతగా భావించాలి అని ఇటిక్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రతాప్ అన్నారు. శుక్రవారం రోజున ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని లోతోర్రె తండాలో వ్యవసాయ శాఖ, అటవీ శాఖ,సిర్పూర్ పేపర్ మిల్లు వారి సంయుక్త





ఆధ్వర్యంలో ఆగ్రో ఫారెస్ట్రి మొక్కల పెంపకం పై రైతులకు, గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా ఏఈఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ సాగునీటి వసతి లేని కారణంగా వర్షాధారంగా సంవత్సరం లో కేవలం ఒకే ఒక్క పంటను పండిస్తున్న భూములలో నీలగిరి, సరుగుడు వంటి బహువార్షిక ఆగ్రో ఫారెస్ట్రి మొక్కలు పెంచడం వల్ల తాత్కాలికంగా మనం కృత్రిమ అడవులను సృష్టించిన వారము అవ్వడమే కాకుండా అతి తక్కువ కాలం లోనే వాటి కలప విక్రయాల ద్వారా అధిక ఆదాయాన్ని రైతు సంపాదించుకునే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలో నీలగిరి మొక్కల సాగును విస్తీర్ణం గణనీయంగా పెంచడంలో విశేషంగా కృషి చేసిన ఆదర్శ రైతులు గుగ్లావత్ రెడ్డి, బానావత్ గణేష్ లను అధికారులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమం లో సిర్పూర్ పేపర్ మిల్లు ప్లాంటేషన్ అధికారి శ్రీధర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు సుందర్, సుధాకర్, బీట్ ఆఫీసర్లు స్రవంతి, కిరణ్, గంగారాం, ఆశిష్, శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన దివ్యాంగులకు యూడిఐడి కార్డులు అందేలా

# చర్యలు తీసుకోవడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** అర్హులైన దివ్యాంగులకు యూడిఐడి కార్డులు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూడిఐడి కార్డుల జారీపై మార్గదర్శకాలు, దివ్యంగుల సమస్యలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగులతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సదరం సర్టిఫికెట్ కు బదులుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి యూనిక్ డిసెబిలిటీ ఐడీ (యూడిఐడి) నంబర్‌ను కేటాయించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మార్చి 1, 2025 నుండి దివ్యాంగుల పునరావాసం, సాధికారత కోసం డైనమిక్ వెబ్ ఎనేబుల్ సిస్టమ్‌ను రూపొందించిందని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా నూతనంగా యూడిఐడి కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్నవారు, నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్డులు 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగులకు అందించడం జరుగుతుందని, స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల ఇంటి చిరునామాకు అందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన దివ్యంగులకు ప్రభుత్వ పథకాల లబ్ధి, పునరావాసం,సాధికారతనుమెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం యూడిఐడి కార్డుల జారీ మార్గదర్శకాలపై సంబంధిత విభాగాల వైద్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, దివ్యాంగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణ పొందిన అభ్యర్థులు

# జీవితంలో నిలదొక్కుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాదు ప్రతినిధి,మార్చి 21, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు



ఎదగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల పాత కలెక్టరేట్ భవనంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో



కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను వినియోగించుకొని జీవితంలో ఎదగాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని తెలిపారు. 40 రోజులపాటు కంప్యూటర్ శిక్షణ, టైప్ రైటింగ్ మెలకువలు అభ్యర్థులకు అందించడం జరిగిందని, శిక్షణలో పొందిన నైపుణ్యతతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో నిలదొక్కుకోవాలని అన్నారు. వివిధ కంపెనీలలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని, శిక్షణలో పొందిన నైపుణ్యత, పరిజ్ఞానంతో రాణించాలని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు మరిన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సమన్వయకర్త సాయికుమార్, శిక్షకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

### సోన్ నూతన సిఐని మర్యాదపూర్వకంగా

# కలిసిన మండల నాయకులు

**సోన్, మార్చి 21 సూర్య మేజర్ న్యూస్:** సోన్ సర్కిల్ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన గోవర్ధన్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన నిర్మల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా




శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సోన్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడడంలో విజయవంతం కావాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఉద్యోగ ప్రచార రథం ప్రారంభం

**కాగజ్ నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలో శుక్రవారం సిర్పూర్ పేపర్ మిల్ లిమిటెడ్ మరియు భారతీయ యువశక్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేపర్ మిల్ నుండి ఉద్యోగ ప్రచార రథాన్ని అనిల్ కుమార్ జనరల్ మేనేజర్ కమర్షిల్ . జెండా ఊపి ఆవిష్కరించారు. 18నుండి 30 సంవత్సరాల వయోపరిమితి



గల యువతి,యువకులకు,ఎస్సీ ఎస్టీ యువతీ, యువకులకు 40 సంవత్సరాలు వయోపరిమితి గలవారికి జాతీయ బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించబడుటకు సహకారం అందించబడును. ఈ కార్యక్రమంలో రమేష్ రావు ఐ ఆర్,విజయ్ సింగ్, నాగరాజు, కమల్ లోహియా హెచ్ ఆర్,రీన బిల్వల్ సిఎస్ఆర్ మేనేజర్ స్వర్ణ , సుభాష్ రిటైర్డ్ తాసిల్దార్,పాపయ్య ఫైనాన్స్ ఆఫీసర్, క్లస్టర్ హెడ్ అశోక్ , కునాల్,శంకర్,మల్లేష్ భారతీయ యువశక్తి ట్రస్ట్ బృందం వారు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ సి పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఎమ్మార్వో

**జన్నారం, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్ :**




జన్నారం మండల కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, ఎస్సై రాజ వర్ధన్లు సందర్శించారు. మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాలు ఉండగా అందులో బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాలలో 619 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను కే.చౌదరి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సందర్శించారు.

## ప్రారంభమైన పది పరీక్షలు భద్రతను పర్యవేక్షించిన తిర్యాణి ఎస్సై శ్రీకాంత్

**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్ :** తిర్యాని మండలంలో శుక్రవారం నుండి



పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి స్థానిక జిల్లా పరిషత్ సెకండియర్ పాఠశాలలో మండలంలోని రొంపల్లి ఆశ్రమ పాఠశాల, చలిమెల బాలికల ఆశ్రమ పాఠశాల, తిర్యాని బాలుర ఆశ్రమ పాఠశాల, గిన్నె దారి బాలికల ఆశ్రమం పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ సెకండియర్ పాఠశాలకు చెందిన 234 మంది విద్యార్థులు పరీక్ష రాశారు పరీక్ష కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని తిర్యాణి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

### ఒకే దేశం ఒకే ఎన్నిక

# ద్వారా అభివృద్ధి సాధ్యం

**- వన్ నేషన్ వన్ ఎలక్షన్**

**జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు**

**కొమరం భీం ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్** ఒకే దేశం, ఒకే ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశ ఆర్థిక భారం తగ్గి అభివృద్ధి లో దేశం ముందుకు వెళుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం కొమురం భీం




ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ తిరుపతి అధ్యక్షాన ఒకే దేశం ఒకే ఎన్నిక పై మేధావులు,విశ్రాంత ఉద్యోగులు,వ్యాపారులు, ప్రజలు యువత లతో వారి అభిప్రాయసేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి భాజపా జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు లు ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం ఒకే ఎన్నిక చేపట్టడం ద్వారా దేశ ఆర్థిక భారం చాల తగ్గి, దేశం అభివృద్ధికి ముందుకు వెళుతుందని అన్నారు. అలాగే రాష్ట్రాలలో వేరువేరు ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో సంక్షేమ అభివృధి కార్యక్రమాలు ఆగిపోతున్నాయని అన్నారు. అనంతరం మేధావుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కో కన్వీనర్ వీరభద్ర చారి, భాజపా మండల అధ్యక్షులు రాంబాబు, నాయకులు అనాజనేయ గౌడ్, కిరణ్, చక్రపాణి, నవీన్ గౌడ్ , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తేజాపూర్ రోడ్‌కు రాజకీయ గ్రహణం - నడక నరక ప్రాయం

**నేరడిగొండ మార్చి 21 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని తేజాపూర్ రోడ్డు కంకర తేలి నడవడానికి చాలా ఇబ్బంది గురవుతున్నామని గ్రామస్తులు అంటున్నారు తేజా పూర్ బస్టాండు నుండి బుద్ధికొండ రోడ్డు వరకు రోడ్డు మంజూరైన రాజకీయాల వల్ల రోడ్డు ఆగిపోయిందని గ్రామస్తులు గ్రామ పెద్దలు అన్నారు తేజా పూర్ రోడ్డుకు రాజకీయ గ్రహణము ఉందని అందువలనే మా గ్రామానికి రోడ్డు వేయలేక పోతున్నారని అంటున్నారు. రాజకీయాలు గ్రామస్తులకు లేవని తమకు రోడ్డు కావాలని ఎన్నిసార్లు పాలకులకు మొరపెట్టుకున్నా వేస్తాం అని చెప్పడం కానీ వేయించలేకపోతున్నారని అన్నారు ఇకనైనా ప్రభుత్వ పాలకులు తేజాపూర్ గ్రామానికి రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా క్రమబద్ధీకరణకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి యంఏ&యూడి ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె పాల్గొన్నారు. జిల్లాలు, మున్సిపాలిటీల వారిగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై చర్చించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతు, ఎల్ఆర్ఎస్ (లే అవుట్ల క్రమబద్ధీకరణ)కు దరఖాస్తు చేసుకున్న వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే పలువురు దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిధిలలో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ రుసుములో 25 శాతం రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులంతా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలని తెలిపారు. మార్చి 31 వ తేదీతో లే అవుట్ల దరఖాస్తుల రుసుము చెల్లించే గడువు ముగుస్తుందన్నారు.



దరఖాస్తుదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన రుసుములు చెల్లించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, యాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో పడి

## చింతలపల్లికి చెందిన వ్యక్తి మృతి


**జన్నారం, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతలపల్లి కు చెందిన వాసాల అరవింద్ (22) ఈనెల 19న కరీంనగర్ లోని కాకతీయ కాలువలో ఈతకు వెళ్లి మృతి చెందడంతో చింతలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వాసాల అరవింద్ కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి అలుగునూరు లోని కాకతీయ కాలువలో ఈత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. శుక్రవారం హుజురాబాద్ వద్ద కాలువలో మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని బయటకు తీసి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. రెండు రోజులుగా మృతదేహం కోసం గాలించగా ఎట్టకేలకు బయటపడటంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. చేతికొచ్చిన కుమారుడు మృతి చెందడంతో గ్రామస్తులు కంటనీరు పెట్టుకున్నారు. మృతుని తల్లిదండ్రులు లింగన్న శంకరవ్వలు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# జన్నారంలో డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిటికీ వినతిపత్రం అందజేత

**జన్నారం, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు మనీష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో డిగ్రీ పరీక్ష కేంద్రం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు



డ్రాప్ అవుట్ అవుతున్నారన్నారు. డిగ్రీ పరీక్షా కేంద్రం లక్షెట్టిపేట లో ఉండడంతో విద్యార్థులు రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారని, బస్సులలో వెళ్లాలంటే తీవ్రమైన రద్దీ నెలకొందని అన్నారు. జన్నారంలో పరీక్ష కేంద్రం లేకపోవడంతో విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకొని చేయుటకు జన్నారంలోనే డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటయ్యే విధంగా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో డిగ్రీ విద్యార్థులు వైష్ణవి, అంజని, షహనా, నవత, ప్రత్యూష, కావ్యాంజలి, పద్మ తదితరులు ఉన్నారు.

### ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ

# త్వరగా పూర్తి చేయాలి

**- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్& అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్**

**మంచిర్యాల మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్ :**

ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ద ప్రకాష్ జ్యోతి, జోనల్ కమీషనర్ అపూర్వలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి లేని లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి



ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడు రుసుము చెల్లించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎఫ్.టి.ఎల్./నిషేధిత భూములకు సంబంధించి ఎల్-2 లాగిన్లో ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, నూతన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రుసుము చెల్లించిన వారికి పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, మండల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్. - 2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్./నిషేధిత భూములకు సంబంధించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధితఅధికారులుతదితరులు పాల్గొన్నారు.

### మందకృష్ణ మాదిగ చిత్రపటానికి

# పాలాభిషేకం

**ఆదిలాబాద్ మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో రణదీవ్ నగర్ లో ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు, పుల్లూరి రాజన్న మాదిగ, జిల్లా కార్యదర్శి గడచంద మోహన్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, మాదిగ అమరవీరులకు నివాళులర్పించే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని జెండా ఆవిష్కరణ, పాలాభిషేకం అనంతరం ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో. సుదీర్ఘంగా మూడు దశాబ్దాలుగా న్యాయమైన డిమాండ్ తో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం. 15% రిజర్వేషన్లను ఏ బి సి డి లు గా వర్గీకరించాలని ఒకే నినాదంతో అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు మందకృష్ణ మాదిగ వారి పోరాట ఫలితమే విజయం సాధించింది నేడు, అదేవిధంగా ఈ ఉద్యమంలో జాతి కోసం అసువులు బాసిన అమరవీరులకు వర్గీకరణ ను అంకితమిస్తూ,



ఈ పోరాటంలో 30 సంవత్సరాలుగా లక్షలాదిమంది, వేలాదిమంది ఉద్యమకారులు జాతి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని శ్రమతో కూడిన కష్టం, త్యాగాలు దృఢమైన సంకల్పబలం, ఊపిరినిచ్చింది, ఈ సామాజిక న్యాయం కోసం అండగా నిలబడేటువంటి అన్ని వర్గాల ప్రజాస్వామ్యవాదులు, అనేకమంది ఉద్యమ శ్రేయోభిలాషులుగా తమ వంతు సహకారం ఏనాడు మరిచిపోలేనిది ఎమ్మార్పీఎస్ పోరాటం, వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ఇకనుండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వచ్చిన రిజర్వేషన్ అవకాశాలను ప్రతి గడపకు చేరే విధంగా విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా అలాగే అంతిమంగా రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా ఆయన కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఆరేపల్లి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ మడిపల్లి మనోజ్ మాదిగ, రూరల్ మండలం ఇన్చార్జి తరుడి శంకర్ మాదిగ, జువ్వక చిన్నయ్య మాదిగ, రమేష్ , కిష్టన్న,అశోక్ మాదిగ, పొచ్చన్న,ఉమేష్, మహిళలు, సావిత్రి, గంగుబాయి, రాంబాయి, రాజేశ్వర్,అశోక్,రవి,గణేష్,సాగర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10 పరీక్షలు ప్రారంభం

**బెజ్జూర్,మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి గంట ముందు నుంచే పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు బారులు తీరారు. పరీక్షల సందర్భంగా ఎస్ఐ కె.ప్రవీణ్ అధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో కేటాయించిన రెండు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పరీక్ష సమయంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 146 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 145 మంది పరీక్షలకు హాజరయ్యారని ఒకరు గైర్హాజరయ్యారని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 130 మంది విద్యార్థులకు మొత్తం మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయా పరీక్ష కేంద్రాల సిఎస్ లు తులసీరామ్,సుదర్శనం తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో కలిపి 16 మంది ఇన్విజిలేటర్లు,ఇద్దరు సిట్టింగ్ స్కాడ్లు విధులు నిర్వహించినట్లు డిఓ లు ఎం.రమేష్ కె.ఉషన్న తెలిపారు.



### రాష్ట్రంలో మాదిగలకు ఉన్నత స్థానం

## కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వంమే

### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్యాల అశోక్

**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మాదిగలకు ఉన్నత స్థానం కల్పించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమేనని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్యాల అశోక్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టినందుకు శుక్రవారం రోజున మండలంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో దండోరా డప్పు సప్పుడుల మధ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం తో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విరామం లేని పోరాటం చేస్తున్న ఎన్నో ప్రభుత్వాలు మారిన నెరవేరని కలని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వచ్చాక తమ కల నెరవేరిందని తెలిపారు. మందకృష్ణ మాదిగ విరామం లేని పోరాటం వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని తెలిపారు. మాదిగలు ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కరిగంటి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, మండల నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పున్నం కుమార్, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు శేర్ల ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మెరుగు వెంకటేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దల బాపు, పడిగెల అమర్, ఆవు నూరి రవీందర్, షేర్ల ఆశయ, షేర్ల అంజయ్య, జిల్లా పెల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టం

### - వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎదగాలి
### - సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి

**బెల్లంపల్లి, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ బాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణ లోని కాన్ఫరెన్సు హాల్ లో మెడికల్ ఇన్వాలిడేట్ అయిన 9 మంది ఉద్యోగుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థకు 100 ఏళ్ళైనా తరగని వనరులు ఉన్నాయన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరే యువతి, యువకులు నిబద్ధతతో పనిచేసి సంస్థ మరియు వారి కుటుంబ ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. విధులకు గైర్హాజరు కాకుండా అధికారుల సూచనలు,ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించి ఉత్తమ ఉద్యోగులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. బొగ్గు నిల్వలకు కొదువ లేదని అందుకే సింగరేణి సంస్థకు మంచి మనుగడ ఉందన్నారు. పనికి వెనుకాడ వద్దని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, పిఓ ఎం.నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సిర్పూర్ పేపర్ మిల్లులో

## త్వరగా ఎన్నికల నిర్వహించాలి

### - సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ సిఐటియు మల్లికార్జున్ డిమాండ్

**కాగజ్ నగర్ రూరల్ ,సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని చీఫ్ సెక్రెటరీ లేబర్ కమిషనర్ను కలిసి సిఐటియు రాష్ట్ర నాయకులు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లోని సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల ప్రక్రియ ప్రారంభించినట్లే ప్రారంభించి తర్వాత నిలుపుదల చేశారు. 2024 నవంబర్లో మిల్లులోని అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాలకు అదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ లెటర్స్ పంపించారు. నవంబర్ మూడో తారీకు లోపల యూనియన్ల వివరాలు, అన్యువల్ రిటర్న్, సబ్మిట్ చేసిన ఎకనాలెడ్జిమెంట్ అందయాలని ఆదేశించారు. అన్ని కార్మిక సంఘాలు వివరాలు సబ్మిట్ చేశారు. ఇప్పటికీ 7 నెలలు కావస్తున్న అదిలాబాద్ డీసీఎల్ ఆఫీసు నుండి మళ్ళీ ఎలాంటి సమాచారం రాలేదు.1978 నుండి సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మిక సంఘం గుర్తింపుకై ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగేవి. గెలిచిన గుర్తింపు సంఘంతో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందం జరిగేది. 2013 నుండి ఆగిపోయింది. 2014 నుండి 2018 వరకు మిల్లులో షట్ డౌన్ అమల్లో ఉండి ఉత్పత్తి నిలిచిపోయింది, తిరిగి ఉత్పత్తి ప్రారంభమై ఏడు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికలు నిర్వహించబడుటలేదు.ఈ పరిస్థితుల్లో కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు యజమాన్యముతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కారం చేసే గుర్తింపు సంఘం లేనందున అనేకమైన కార్మికుల సమస్యలు పెండింగ్లో పడినవి. కార్మికులే కమిటీ గా ఏర్పడి సమస్యలు విన్నవించినా పూర్తి స్థాయిలో వినే పరిస్థితి మేనేజ్మెంట్కు లేదు. కార్మికులు వారి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఉద్యోగ భద్రత లేక భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. సిర్పూర్ పేపర్ మిల్లు జెకె యజమాన్యం చెప్పిందే మాట, చేసిందే శాసనంగా ఉంది, కనీస సౌకరమైన క్యాంటీన్ కూడా లేదు, కార్మికులు గతంలో అనుభవించిన సంవత్సర సెలవులలో కూడా కోత విధించారు. ఇట్టివిషయాలపై మా యూనియన్ గా డీసీల్ ఆదిలాబాద్ కీ వినతి పత్రం ఇచ్చి 5 నెలలు గడిచినా కూడా స్పందన లేదు. లేదని అన్నారు వెంటనే ఎన్నికలు నిర్వహించపోతే కార్మిలందరితో చలో కమిషనర్ ఆఫీస్ నిర్వహిస్తామని అన్నారు.దానికి కమిషనర్ స్పందిస్తూ డిప్యూటీ లేబర్ కమిషనర్ కు ఎన్నికల కోసం ఆదేశాలు జారీ చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ లు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో

### నేటి టీపీఎఫ్ మహాసభల కరపత్రాలు విడుదల

**బెల్లంపల్లి, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**




ప్రజాస్వామిక తెలంగాణ సాధన లక్ష్యంగా మార్చి 23న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజాఫ్రంట్ (టీపీఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా 3వ మహాసభల కరపత్రాలను శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ టి. జైపాల్ సింగ్, ప్రజాకళామండలి జిల్లా కన్వీనర్ ఆడెపు సమ్మయ్య పాల్గొని మహాసభల గురించి వివరించారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడ్డాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాస్వామిక విలువలు మరింత ప్రమాదంలో పడిపోయాయని తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం, ప్రజావ్యతిరేక పాలనను ఎదిరించేందుకు అన్ని ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా రావాలని పిలుపునిచ్చారు. మహాసభలను విజయవంతం చేయడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టీపీఎఫ్, ప్రజాకళామండలి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం ఈ మహాసభలు ఎంతో కీలకమని, అందరూ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ నాయకులు చందు, పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అన్నదాతకు నష్టం

**తిర్యానీ, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి మండలంలోని పొద్దుతిరుగుడుపు పెసర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలి తోడవడంతో శుక్రవారం వారసంతతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు మండలంలోని గంభీరావుపేట గ్రామానికి చెందిన పబ్బాల బుచ్చయ్య కు చెందిన ఎకరం పెసర పంట పూర్తిగా నేలమట్టం కావడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.



### షీ టీం ఆధ్వర్యంలో

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**తిర్యానీ , సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు అదనపు ఎస్పి ప్రభాకర్ రావు పర్యవేక్షణలో తిర్యాని ఆశ్రమం పాఠశాల నందు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. భరోసా టీం ఇన్చార్జి ఎస్ఐ తిరుమల, మహిళా ఎస్సై శిరీష మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. భరోసా సెంటర్ 8712670561 ,షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు, మహిళా ఎస్సై తిరుమల, శిరీష, తిర్యానీ ఏఎస్ఐ నారాయణ మరియు పాఠశాల సిబ్బంది , షీ టీం సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.




## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**బోథ్, మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో నీటి కొరత సమీపిస్తున్నందున బోథ్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి కి వి.డి.సి. అధ్యక్షులు అల్లకొండ పోతన్న ,కమిటీ గ్రామ ప్రజల సమక్షంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ఎండాకాలం ఇంకా మూడు నెలలు ఉంది కానీ ఇప్పటికే కొన్ని కాలనీలలో నీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని, ఇది ఇలాగే కొనసాగితే వచ్చే మూడు నెలలు ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది కావున దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడే తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.



# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన తాండూర్ సీఐ కుమారస్వామి ,ఎస్సై కిరణ్ కుమార్


**తాండూర్ ,సూర్య మేజర్ న్యూస్**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ,ఎస్సై కిరణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు.తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు విద్యా భారతి కిష్టంపేట ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది .పరిసర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా తిరగడానికి అనుమతులు లేవు .పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుంది .కావున పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు ఎవరు గుమికూడి ఉండకూడదు .పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు సమావేశాలు ర్యాలీలు మైకులు, డీజే లతో ఊరేగింపులకు ధర్నాలకు ప్రచారాలకు అనుమతులు లేవు .పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాలలో ఇంటర్నెట్ జిరాక్స్ దుకాణాలు మూసివేసి ఉంచాలి. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.శాంతి భద్రతలకు విగాథం కలగకుండా పోలీసు వారు చెప్పే సూచనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## ఆర్టీసీ నిర్మల్ డిపోమేనేజర్‌గా పండరి నియామకం

**నిర్మల్ , సూర్య మేజర్ న్యూస్**



మియాపూర్ – 2 డిపో లో అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎం )గా పనిచేసి పదోన్నతి పై నిర్మల్ డిపో మేనేజర్‌గా పండరి నియమితులయ్యారు. డిపో మేనేజర్ పండరికి నిర్మల్ డిపో సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఇదివరకు డిపోమేనేజర్‌గా పనిచేసిన ప్రతిమా రెడ్డి ఆదిలాబాద్ డిపోకు బదిలీపై వెళ్లారు.

## కడ్తాల్లో శ్రీ వందన ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సోన్, మార్చి 21 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామంలో శ్రీ వందన ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అట్టి వైద్య శిబిరాన్ని బిజెపి నాయకుడు వి సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు



అభినందనీయం.శ్రీ వందన ఆసుపత్రి నిర్మల్ వారు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. తన స్వగ్రామంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు ఉచితంగా పంపిణీ చేసి నిరుపేదలకు వైద్య సేవలు అందించిన శ్రీ వందన ఆసుపత్రి యాజమాన్య సభ్యులు వి. సురేష్ గౌడ్, సతీష్, డాక్టర్ ప్రసాద్, ఆసుపత్రి వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మరిన్ని ఉచిత వైద్య సేవలు అందించి, సామాజిక సేవలో భాగస్వాములు కావాలని వారికి సూచించారు. లాభాపేక్ష లేకుండా, అంకితభావంతో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని అన్నారు. వీరు అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ సర్పంచ్ దేవేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బర్మ రాజ నరసయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగాదాస్, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ భీమేష్, రంజిత్ గౌడ్, రహమత్, పసుపుల అశోక్, ఇబ్రహీం, విజయ్ గౌడ్ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### వార్షిక తనిఖీల్లో భాగంగా భైంసా గ్రామీణ పోలీస్ స్టేషన్

## రికార్డ్స్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

### -ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి
### -క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలి

**భైంసా రూరల్,మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో బాగంగా తానికి చేయటం జరిగింది.జిల్లా ఎస్పీ మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌లో పని చేసే సిబ్బంది యొక్క డ్రిల్ సమీక్షించారు మరియు ప్రతి శనివారం జరిగే డ్రిల్ పరేడ్ లో పాల్గొనాలని తెలిపారు. సిబ్బంది యొక్క జనరల్ కిట్ లో ఉండే



వస్తువుల వివరాలు,వాటి యొక్క ఉపయోగాలు సిబ్బందికి వివరించారు. వాటిని భద్ర పరిచే విదానాన్ని పరిశీలించటం జరిగింది. వెనువెంటనే పోలీస్ స్టేషన్‌లో ఉన్న ప్రభుత్వ వాహన లను మరియు వాటి రికార్డ్స్ ను పరిశీలించారు.స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.నారి శక్తి ప్రోగ్రాం లో పాల్గొంటున్న మహిళా కానిస్టేబుల్లను ప్రోగ్రాం లో చేసే విడుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అక్క లో పాల్గొన్న మహిళా సిబ్బందితో మాట్లాడి వారు వెళ్తున్న పాఠశాల గురుంచి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని వారికి తగిన సూచనలు చేశారు. నారి శక్తి లో పాల్గొనే సిబ్బంది బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఎస్పి వెంట అవినాష్ కుమార్,సి.ఐ నైలు మరియు గోపినాథ్,ఎస్.ఐ లు రవీందర్,భాస్కరాచారి మరియు ప్రొబేషనరీ ఎస్ఐ సుప్రియ,స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

### సివిల్ సప్లై హమాలి కార్మికులను

## నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### - ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :ఎస్. బాలరాజు

**కాగజ్ నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో సివిల్ సప్లైహమాలి కార్మికుల జిల్లా 4వ మహాసభ శుక్రవారం జరిగింది.సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బోగే ఉపేందర్ అధ్యక్షతన జరిగింది, ముందుగా జెండాను ఎస్. బాలరాజు ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు,కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను విడదీసి కార్పొరేట్లకు అనుకూలంగా 4కోడ్ తయారు చేశారని కార్మికులాన్ని కట్టుపి బానిసలుగా చేసారని అన్నారు, కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ




యజమాన్య సంస్థ సివిల్ సప్లై కార్పొరేషన్ లో హమాలీలు,స్వీపర్లు ,దినసరి కూలీల కంటే ధారణమైన పరిస్థితిలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బడా వ్యాపారులకు వందల కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చే ప్రభుత్వం పేద ప్రజలకు అన్నం పెట్టి సివిల్ సప్లై కార్పొరేషన్ను సేవా దృక్పథంతో కాకుండా వ్యాపార కోణంలో చూడటం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ గత ప్రభుత్వ బకాయిలను బహిర్గతం చేయాలని.మిల్లర్ల నుండి రావలసిన 11వేల కోట్లు వసూలు చేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలు స్వీపర్లకు పెరిగిన ధరలకు అనుకూలంగా రేట్లు పెంచాలని ఎఫ్.సి.ఐ .మాదిరిగా హమాలీలకు నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని బోనస్ను 10వేలుకు పెంచాలని డిమాండ్ చేశారు.రిటైర్డ్ అయిన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని,గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులు తీసుకుని అధికారం కల్పించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులు తమ సమస్యలను పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్,నాయకులు సుధాకర్,బుదాజి,దత్తు, సత్యనారాయణ, శంకర్, కొమురక్క తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**రామకృష్ణాపూర్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.**

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందని రామకృష్ణాపూర్ పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు, ఈ సందర్భంగా వారు శుక్రవారం రామకృష్ణాపూర్ లో గల సిహెచ్ పి దగ్గరలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పద్మశ్రీ మందకృష్ణ మాదికి పాలాభిషేకం చేయడం జరిగింది, అదేవిధంగా నరేంద్ర మోడీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో క్యాతనపల్లి టౌన్ అధ్యక్షులు రాచర్ల సరేష్, కాదా సి సంపత్, పుల్లూరి కళ్యాణ్, ఆరు మూల పోషం, సలిగోముల రమేష్,రేణిగుంట్ల పోచం, కాంపల్లి పూర్ణచంద్ర, దాసరపు ఆగయ్య, కలువల శ్రీనివాస్, సుభాష్, గోడిసెల తిరుపతి, చంద్రయ్య, సారయ్య, గోడిసెల రమేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు కన్నూరి రాజేందర్, అజయ్ విజయ్, చొప్పదండి నర్సింగ్ పాల్గొన్నారు.

